ప్రతిభా పరీక్షకు విశేష స్పందన

విశాలాంధ్ర - సోంపేట : ఈ మండలం బారువలో పూర్వ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో 64వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం నిర్వహించిన డివిజనల్ స్థాయి ప్రతిభా పరీక్షకు విశేష స్పందన లభించింది. అనేక గ్రామాల నుంచి 198 జట్లు పరీక్షకు హాజరయ్యాయి. ఈ పోటీల్లో వజ్రపుకొత్తూరు మండలం మంచినీళ్లపేట ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాల మొదటి స్థానంలోను, మామిడిపల్లి ప్రాథమిక పాఠశాల 2వ స్థానంలోను గెద్దూరు ప్రాథమికపాఠశాల 3వ స్థానంలోను నిలిచాయి. మందస మండలం కొత్తూరు అదే మండలం కేశుపురం, వరుసగా 4, 5, 6వ స్థానాల్లో నిలిచాయి. వీరికి ప్రత్యేక బహుమతులు అందజేశారు. 7 నుంచి 16వ స్థానాల వరకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

కస్పావీధిలో ఏట్టకేలకు అదుపులోకి వస్తున్నా డయేరియా

విశాలాంధ్ర - పొందూరు : మండల కేంద్రం కస్పావీధిలో ఐదురోజుల క్రితం నుండి దడపుట్టించిన డయేరియావ్యాధి ఏట్టకేలకు అదుపు లోకి వస్తుంది. పంచాయతీ అధికారులు తీసుకున్న నిర్ణయాలు యుద్ధప్రాతిపదికన నిర్వహించిన పరిశుద్యకార్యక్రమాలు, బాదితుల కుటుంబా లకు నిర్వహించిన అవగాహన, నిరాంతం డయేరియా ప్రభలిన ప్రాంతానికి అంది ంచిన సురక్షితమైన త్రాగునీరు, వైద్య సిబ్బంది తీవ్ర కృషి తుదకు ఫలించినట్లుంది. ఐదు రోజులుగా నిరంతరం నిర్వహిస్తున్న వైద్య శిబిరాలు, బాదితుల ఇంటింటికి వెళ్ళి వైద్యులు అందిస్తున్న మెరుగైన చికిత్సలుతో వ్యాది అదుపులోకి వచ్చింది. మూడవరోజు బుదవారం కేవలం ఇద్దరు మాత్రమే స్థానిక ఆసుపత్రిలో చేరారు. వారుకూడా ముందురోజు చికిత్స తీసుకుని మెరుగైన చికిత్సకోసం చేరినవారు మాత్రమే. ఐదవరోజు ఎటువంటి కొత్తకేసులు నమోదు కాకపోవడంతో వైద్య, పంచాయతీ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. డయేరియా ఉన్న ప్రాంతాలలో పంచాయతీ ఈవో మోహన బాబు ఆధ్వర్యంలో నిరంతరం పారిశుద్ధ్య కార్య క్రమాలు నిర్వహిస్తున్నారు. ట్యాంకర్లతో సురక్షిత మైన త్రాగునీటిని నిరంతరం అందుదాటులోకి తెచ్చారు.

సుపత్రిలో రోగులను పరామర్శించిన డీసీహెచ్ఎస్...

పొందూరు ప్రభుత్వ ఆసుపత్రి (సీహెచ్సీ)లో చికిత్స పొందుతున్న డయేరియారోగులను శ్రీకాకుళం డీసీహెచ్ ఎస్ కళ్యాణబాబు బుధవారం పరామర్శించారు. ఆసుపత్రిలో అందు తున్న వైద్య సేవలను అడిగి తెలుసు కున్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని. కలుషి తమైన చేపలు, మాంసం తినవద్దని సూచించారు. జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. డీసీహెచ్ ఎస్ తోపాటు డాక్టర్ సుజాత, ఆసుపత్రి సూపరింటెండెంట్ పి. సుజాత, వైద్యులు రమేష్ నాయుడు తదితరులు ఉన్నారు.

సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు శ్రీకాకుళంలో ట్రైనింగ్

విశాలాంధ్ర - పోలాకి : ప్రభుత్వ జూనియర్ కళాశాల పోలాకి సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు శ్రీకాకుళం మునసబుపేట ఏరియాలో బుధవారం ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ కె గోవిందరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణంలో ఉన్న బిల్డింగ్స్ ను కన్వెన్షన్స్ ట్రైనింగ్ లో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు. అక్కడకు అకస్మాత్తుగా ఒకేషనల్ ఆఫీసర్ డిప్యూటీ డిఇఓ తాతారావు డివి ఈవో ఎస్ తవిటి నాయుడు చేరుకొని సందర్శించారు. ఈ మేరకు వారువిద్యార్థులకు సలహాలు సూచనలు చేసినట్లు తెలిపారు. సంబంధిత లెక్చరర్ శ్రీ బివిఎల్వి నరసింహులను అభినందించారు.

సమస్యల పరిష్కారంలో ఎందుకు ఆలసత్వం చేస్తున్నారు!

గ్రామసభలో సభ్యులు నిలదీత

విశాలాంధ్ర - మెలియాపుట్టి : గడిచిన కొన్నాళ్లుగా గ్రామంలో వివిధ సమస్యలతో ప్రజలు సతమత మవుతున్న గాని వాటి పరిష్కారంలో పంచా యతీ వారు ఎందుకు తాత్సారం చేస్తున్నారని, గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత మీపై లేదా అని సర్పంచ్ ప్రతినిధికి గ్రామస్తులంతా ముక్తకంఠంతో ప్రశ్నించిన వైనం మెలియాపుట్టి మండలం, రట్టిని గ్రామంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళితే రట్టిని గ్రామంలో కార్యదర్శి సుహాసిని మహాపాత్రో ఆధ్వర్యంలో బుధవారం నాడు గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో గ్రామంలో కొన్ని రోజులు మంచినీటి కుళాయి వస్తే కొన్ని రోజులు వరకు నీరు రావడం లేదని, శానిటేషన్ కూడా సకాలంలో చెయ్యకపోవడం వల్ల పరిశుభ్రత లోపిస్తుందని, వీధిదీపాలు సరిగ్గా పనిచేయకపోవడం, త్రాగేనీటి హ్యాండ్ బోర్ సైతం చాలా కాలంగా సరిగ్గా పనిచేయడం లేదని దీని గూర్చి ఎన్ని మార్లు చెప్పినా ఎటువంటి ప్రయోజనం లేదని, గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల చెత్తా చెదారం పేరుకుపోవడంతో పాటు ఉపయోగించే నీరంతా రోడ్డు పైకి రావడం జరుగు తుందని, గ్రామంలో ఉన్నటువంటి విద్యుత్ స్తంభాలలో చాలావరకు మరమ్మత్తులకి గురైయ్యాయని దీనివల్ల ఎప్పుడు, ఏం ప్రమాదం జరుగుతుందోనని, పంచాయతీ భవనంకి గడిచిన కొంత కాలంగా విద్యుత్ సరఫరా లేదని వివిధ సమస్యలపై గ్రామస్తులంతా కలిసి ముక్తకంఠంతో గ్రామసభలో అడగడంతో దీనిపై సర్పంచి ప్రతినిధి హరిచంద్ర శ్యామ్లో మాట్లాడుతూ గతంలో చేసిన పనులకు సంబంధించి నిధులు పెండింగ్లో ఉన్నాయని నిధులు వచ్చిన తర్వాత పనిచేస్తామని చెప్పినట్టుగా తెలుస్తుంది. గ్రామసభలో సర్పంచి ప్రతినిధి హరిచంద్ర శ్యామ్లో, కార్యదర్శి సుహాసిని మహాపాత్రో, జనసేన పార్టీ నాయకులు ప్రశాంత్ తోపాటు శ్రీను, తరుణ్, సింహాచలం, జగన్నాయకులు, శివాజీ, మహిళలు, గ్రామ పెద్దలు, సచివాలయం సిబ్బంది రాజారావు తదితరులున్నారు.

గ్రిగ్స్ పోటీల్లో 'ఈదులవలస' మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - నరసన్నపేట/పోలాకి : నియోజకవర్గ గ్రిగ్స్ పోటీల్లో పోలాకి మండలం ఈదులవలస మోడల్ స్కూల్కు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. మబగాం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ క్రీడా పోటీల్లో పాఠశాలకు చెందిన పి.తేజస్విని(10వ తరగతి) 3,000మీటర్లు, 1500మీటర్లు పరుగు పందెంలో ప్రధమ స్థానం కైవసం చేసుకుంది. అలాగే 800మీటర్లు పరుగు పందెంలో ద్వితీయ స్థానం స్వంతం చేసుకుంది. 9వ తరగతికి చెందిన ఎం.తనుశ్రీ 800మీటర్లు పరుగు పందెంలో ప్రధమ స్థానం, 1500మీటర్లు పరుగు పందెంలో ద్వితీయ స్థానం పొందింది. ఎనిమిదవ తరగతికి చెందిన జె.శరణ్య 400 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం, త్రిపుల్ జంప్లో తృతీయ స్థానం కైవసం చేసుకుంది. ఎనిమిదవ తరగతి చెందిన కె.భరత్కుమార్ 800మీటర్ల పరుగు పందెంలో ప్రధమ స్థానం, 1500మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించారు. నియర్స్ విభాగంలో ఏడవ తరగతి చదువుతున్న పి.ఝాన్సీ 400మీటర్ల, 600మీటర్ల పరుగు పందెంలో ప్రధమ స్థానం పొందారు. అలాగే లాంగ్ జంప్లో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. అంతేకాక వ్యక్తిగత ఛాంపియన్షిప్ పొందారు. విజేతలైన క్రీడాకారులందరికీ బుధవారం పాఠశాల ప్రిన్సిపాల్, పైడి ప్రవీణ, ఫిజికల్ డైరక్టర్, వి.నీలం, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలియచేసారు.

పలాస విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర - పలాస : సదరన్ ఇండియా సైన్స్ ఫెస్ట్ 2024 -2025 విద్యా సంవ్సరానికి సీర్ట్ మరియు సమగ్ర శిక్షా ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈ నెల 7 నుండి రెండు రోజులపాటు నిర్వహించబడిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ లో పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి జస్వంత్ పాత్రో ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచాడు. గైడ్ టీచర్ జినగ షణ్ముఖరావు ఆధ్వర్యంలో ప్రదర్శించిన రీజనరేటివ్ బ్రేకింగ్ సిస్టం ప్రాజెక్టుకు వ్యక్తిగత విభాగంలో రాష్ట్ర స్థాయిలో విజేత నిలవడంతో సమగ్ర శిక్షా రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు చేతుల మీదుగా బహుమతిని పాత్రో అందుకున్నారు..రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్లో గెలుపొందిన విద్యార్థి మరియు గైడ్ టీచర్ కు పాఠశాల హెచ్ఎం డి .దాశరధి మరియు పాఠశాల యాజమాన్య కమిటీ తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

సస్టైనబుల్ రైన్ మేనేజ్మెంట్ ప్రాజెక్టులో రాష్ట్రస్థాయి అవార్డులు

విశాలాంధ్ర - సంతబొమ్మాలి : సంతబొమ్మాలి మహాత్మాగాంధీ జ్యోతిరావుపూలే బాలుర పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యా ర్థులకు సస్టైనబుల్ రైన్ వాటర్ మేనేజ్మెంట్లో ప్రాజె క్టులో రాష్ట్రస్థాయి అవార్డు లభించాయి. ఇటీవల జిల్లా స్థాయి రైన్ సస్టైనబుల్ మేనేజ్మెంట్ పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికైన అమ్ముల దీపక్, అంజంగి శివ హరీష్ లతోపాటు, ఆ ఇద్దరు విద్యార్థులకు గైడ్గా ఉన్న పాఠశాల ఉపాధ్యాయిని అంగూరు సుధ లకు అవార్డులు లభించాయి. ఈ అవార్డులు బుధవారం ఆంధ్రప్రదేశ్ రాజధాని విజయవాడలో సంబంధిత మేనేజ్మెంట్ అధికారుల ద్వారా చేతుల మీదుగా అందుకున్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో పాటు గైడ్ టీచర్ కు సంతబొమ్మాలి మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బాలుర పాఠశాల ప్రిన్సిపల్ ఎం.కృష్ణ, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

సారవకోట రైతుబజార్ను పునః ప్రారంభించండి



విశాలాంధ్ర - జలుమూరు : మండల కేంద్రం సారవకోట లో గల రైతు బజారును పునః ప్రారంభించాలని ప్రజలు రైతులు కోరారు రెండు దశాబ్దాల కాలం క్రితం పంచాయతీ కృషితో రెండు సెంట్లు స్థలంలో రైతు బజారుని ఏర్పాటు చేశారు. సారవకోట గ్రామ కూడలిలో దీనిని లక్షల రూపాయలు వెచ్చించి నిర్మాణం చేపట్టారు. ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది కేవలం దీనిని వినియోగించకుండా లోపల ఉందని దురుద్దేశంతో కొందరు వ్యాపారులు దాన్ని వెనక్కి పెట్టి రహదారులపై వ్యాపారాలు సాగిస్తున్నారు. దీని వలన పవిత్రమైన ప్రభుత్వ స్థలం మరియు రైతులకు ప్రజలకు ఉపయోగపడ వలసిన దానిని ఇలా నిర్వీర్య పరచడంతో అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. పాలకులు అధికారులు పరిశీలించి రైతు బజార్లు ప్రారంభిస్తే బాగుంటుందని పలు అభిప్రాయ వ్యక్తపరిచారు ఎప్పటికైనా దీనిపై చర్యలు చేపట్టాలని పలువురు కోరారు.

విద్యార్థులలో దాగిఉన్న ప్రతిభను గుర్తించేందుకే క్విజ్ పోటీలు

జడ్పీ చైర్పర్సన్ పిరియ విజయ

విశాలాంధ్ర - కవిటి : విద్యార్థులలో దాగిఉన్న ప్రతిభను గుర్తించేందుకు క్విజ్ పోటీలు ఎంతగానో దోహద పడతాయని జడ్పీ చైర్పర్సన్ పిరియ విజయ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం మండలంలోని వరక పంచాయతీ నర్తుపుట్టుగ గ్రామంలో జిల్లా స్థాయి క్విజ్ పోటీలను జడ్పీ చైర్పర్సన్ పిరియా విజయ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులలో దాగిఉన్న ప్రతిభను గుర్తించేందుకు క్విజ్ పోటీలు మంచి వేదిక వంటివని అన్నారు.ఇటువంటి క్విజ్ పోటీలు నిరుద్యోగులకు,పోటీ పరీక్షలలో పాల్గొనే వారికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో దట్టి అజయ్, నర్తు శివాజీ, పురియా శ్రీకాంత్, నర్తు సోమేశ్, గోనప శివాజీ, నర్తు దూదయ్య, నర్తు కాళీ, కేశవరావు, భాస్కర్, కొల్లి బాలయ్య, నర్తు యాదవ్ కుమార్, యుగంధర్, అఖిల్,దాసయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఘనంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - పలాస : పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల పలాస ప్రాంగణంలో బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో కన్నుల పండుగగా ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముందుగా భోగి మంటలు వేసి సంక్రాంతి చక్ర పొంగలి తయారు చేసి విద్యార్థిని విద్యార్థులకు అందించారు కళాశాల క్రీడా ప్రాంగణంలో రంగురంగుల గాలిపటాలను విద్యార్థులు ఎగరవేశారు విద్యార్థిని విద్యార్థులకు రంగవల్లికల పోటీని నిర్వహించారు ఈ పోటీలో విద్యార్థులు ఎనలేని ఉత్సాహం ప్రదర్శిస్తూ రంగురంగుల అందమైన ముగ్గులను వేసి ప్రధమ ద్వితీయ తృతీయ బహుమతులను చేజకించుకున్నారు విద్యార్థులు వేసిన రంగవల్లికలు ఆహుతలను ఎంతగానో అలరించాయి. కళాశాలలోని మహిళా సాధికారిక విభాగము ఐక్యూఏసి విభాగం పర్యవేక్షణలో గాను నృత్య పోటీలు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతీయత అంటేనే సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమని వివరించారు. ఈ పండుగలు ఆచారాలు కొన్ని వందల ఏళ్లుగా ఒక తరం నుండి మరొక తరానికి అనువర్తితమవుతుంటాయని సంక్రాంతి విశిష్టతను విద్యార్థులకు వివరించారు అనంతరం విద్యార్థుల కేరింతలు నృత్యాలతో శోభయానముగా జరిగింది. భోగి మంటలు రంగవల్లులు చూపులను విశేషంగా అలరించాయి విద్యార్థులు అధ్యాపకుల సాంప్రదాయ వస్త్రధారణ ఆహుతులను. ఆకట్టుకునెల ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గారితో పాటు వైస్ ప్రిన్సిపాల్ ఎల్ గణపతి రావు గారు ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ వెంకటరమణ గారు మహిళా సాధికారిక విభాగ అధ్యాపకులు మరియు కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

నాటు టమాటాపై ప్రజలకు ఆసక్తి

విశాలాంధ్ర - జలుమూరు : ఇంత వరకు ప్రజలు హైబ్రిడ్ టమాటా ఇతర జిల్లాల నుండి ఇక్కడికి వచ్చే టమాటాలు వినియోగించారు తప్ప నాటు టమాటాను చూడలేదని నేడు నాటు టమాట పంట దిగుబడి కావడంతో ప్రజలు ఎంతో ఆసక్తికరంగా కొనుగోలు చేస్తున్నారు. అనేక గ్రామాల్లో టమాటా పంట సాగు తక్కువైనప్పటికీ తరతరాలు నుండి సారవకోట మండలం కిడిగి గ్రామంలో కూరగాయల సాగే ప్రాధాన్యతగా రైతులు జీవిస్తున్నారు ఈనాటు టమాటాలను బజార్లోకి వచ్చాక ప్రజలు కొనుగోలు కోసం ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం కిలో 50 రూపాయలు వంతెన రైతులు అమ్మకాలు సాగిస్తున్నారు. కూరలు వండితే అద్భుతంగా ఉంటాయని పలువురు మహిళలు తెలిపారు.

కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్గా కణితి నవీన్

- ఈ కమిటీలో ఏపీ అధికారికి అవకాశం దక్కడం ఇదే మొదటిసారి
- జిల్లా వాసికి అరుదైన అవకాశంతో జిల్లా వాసుల హర్షం



విశాలాంధ్ర - శ్రీకాకుళం : కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా శ్రీకాకుళం జిల్లా నందిగాం మండలం హరిదాసు పురం గ్రామానికి చెందిన కణితి నవీన్ నియమితులయ్యారు. ఏపీ అర్ అండ్ బీ శాఖలోని జాయింట్ స్టేట్ ఆర్కిటెక్ట్గా ఉన్న నవీన్ గతంలో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ క్రమశిక్షణ కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఛైర్మెన్గా నియ మించింది. ఈ కమిటీలో ముగ్గురు సభ్యులు ఉంటే అందులో ఒకరిని ఎన్నుకుంటారు. మిగిలిన ఇద్దరిని కేంద్రం నామినేట్ చేస్తుంది. పుష్కర్ మురలీధర్ కన్విండే (మహారాష్ట్ర) అజయ్ కేశవ్ (చండీఘర్) అనే సభ్యులను కేంద్రం నామినేట్ చేసింది. ఈ కమిటీ దేశ వ్యాప్తంగా మౌలిక వసతుల విషయంలో నిబంధనలు పాటించని, తప్పులు చేసిన అర్కిటెక్ట్లపై ఈ క్రమశిక్షణ కమిటీ విచారించి అర్కిటెక్ట్స్ యాక్ట్ 1972 ప్రకారం చర్యలు తీసుకుంటుంది. ఈ కమిటీలో మొదటి సారి రాష్ట్ర అధికారికి అవకాశం కలిగింది. అది కూడా శ్రీకాకుళం జిల్లా వ్యక్తికి ఈ అవకాశం రావడంతో జిల్లా వాసులు ఆనందం వ్యక్తం చేస్తూ, పలువురు జిల్లా ప్రముఖులు నవీన్కు శుభాకాంక్షలు తెలిపి మరిన్ని ఉన్నత పదవులు పొందాలని, దేశ వ్యాప్త కమిటీలో ఛైర్మెన్గా జిల్లాకు ఎంతో పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

పాఠశాల నిర్వహణ సమర్థవంతంగా ఉండాలి

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ మరింత సమర్థవంతంగా ఉండాలని సర్వశిక్ష ఏపీసీ డాక్టర్ శశిభూషణ్ అన్నారు. శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాల (చిలకపాలెం)లో ఎంఈవోలకు, ఉన్నత పాఠశాల హెచ్ఎంలకు వారం రోజుల పాటు నిర్వహిసున్న స్కూల్ లీడర్షిప్ డెవలప్మెంటు ప్రోగ్రాం (ఎస్ఎల్డీపీ) ముగింపు కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం, విద్యార్థుల కామన్ మా కొలతల వివరాలను అప్లోడ్ చేయాలన్నారు. పదో తర గతి ఫలితాలు, ఉపాధ్యా యులు హౌస్ హెల్డ్ సర్వే, సమగ్ర సమాచారం సకాలంలో ఆన్లైన్లో అప్లోడ్ చేసి, జిల్లాను ప్ర థమ స్థానంలో నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో కోర్సు కోఆర్డినేటర్ బి.గోవిందరావు. క్యాంప్ ఇన్చార్జి జి.రాజ్కేశోర్, రాష్ట్ర పరిశీలకుడు అమ్మినాయుడు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఎన్పీసీఐఎల్ 'ఆటమ్ ఆన్ వీల్స్' మొబైల్ ఎగ్జిబిషన్కి విశేష స్పందన

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : న్యూక్లియర్ ఎనర్జీ యొక్క ఉపయోగం మరియు సామాజిక ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి మరియు వారిని విద్యావంతులను చేయటానికి, శ్రీకాకుళంలోని ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల వద్ద బుధవారం 2024న "ఆటమ్ ఆన్ వీల్స్" కింద ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ప్రచారం కింద, ప్రముఖుల సమక్షంలో ప్రత్యేక మొబైల్ ఎగ్జిబిషన్ బస్సును జెండా ఊపి ప్రారంభించారు. ప్యానెల్లు, ఎస్ఈడీ టీవీ, ఆడియో వీడియో ప్రొజెక్షన్ సిస్టమ్, కరపత్రాలు మొదలైన వాటి ద్వారా 39000 మందికి పైగా వ్యక్తులకు అణుశక్తి యొక్క వివిధ వినియోగాలు గురించి సమాచారం అవగాహన కల్పించారు. ఈ మొబైల్ ఎగ్జిబిషన్ శ్రీకాకుళం జిల్లాలోని 11 కంటే ఎక్కువ మండలాల్లోని 80 గ్రామాలు, పాఠశాలలు, మార్కెట్లు, కమ్యూనిటీ సెంటర్లు, పంచాయతీ భవన్లను సందర్శించి ప్రజలకు అవగాహన కల్పించింది. ఈ మొబైల్ ఎగ్జిబిషను పాఠశాల విద్యార్థులు, మహిళలు, యువకులు, గ్రామ పంచాయతీ సభ్యులు, గ్రామస్తులు, ఆస్పత్రులు, ఇతర సంస్థల ఉద్యోగులు, ప్రజా చైతన్య యాత్రలో మంచి భాగస్వామ్యం లభించింది. ఈ ప్రత్యేక ప్రజా అవగాహన ప్రచారంలో భాగంగా, అణుశక్తి మరియు భద్రతకు సంబంధించిన శాస్త్రీయ అంశంపై అనేక విద్యా / యానిమేషన్ చిత్రాలను కూడా ప్రదర్శించారు. అణుశక్తికి సంబంధించిన వివిధ విషయాలపై సృజనాత్మక కరపత్రాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. రానున్న రెండు నెలల్లో ఈ మొబైల్ వాహనం శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలోని మిగిలిన మండలాలను కవర్ చేస్తుందని, అనేక గ్రామాల ప్రజలకు దశలవారీగా అవగాహన కల్పిస్తుందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు.

పేద రోగుల చికిత్సకు 'చంద్రబాబు' భరోసా : ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర - నరసన్నపేట : రాష్ట్రంలోని పేద రోగుల చికిత్సకు ముఖ్యమంత్రి, చంద్రబాబు నాయుడు భరోసా ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో మండలంలోని గొట్టిపల్లి పంచాయితీ పరిధిలో ఉన్న వృద్ధాశ్రమంలో పనిచేస్తున్న కె.వి.ఎస్.శాంతమూర్తి ఎముకల వ్యాధి శస్త్ర చికిత్స నిమిత్తం రూ.1.50లక్ష చెక్కును ఆయనకు అందచేశారు. అలాగే పట్టణంలో పప్పుల వీధికి చెందిన తంగుడు ప్రమీలా మెకాళ్ళ సమస్యకు సంబంధించి శస్త్రచికిత్స నిమిత్తం రూ.81వేలు చెక్కును ఆమెకు అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే, రమణమూర్తి మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన రోగులు అధైర్య పడవద్దని, మీ అనారోగ్య సమస్యలను శాశ్వతంగా పరిష్కారం చేసేందుకు ముఖ్యమంత్రి, చంద్రబాబునాయుడు ఎప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, నరసన్నపేట వంశధార డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్, శిమ్మ చంద్రశేఖర్, టిడిపి నాయకులు, గొద్దు చిట్టిబాబు. పూతి రమణ, జామి వెంకటరావు, అదపా చంద్రశేఖర్, కింజరాపు రామారావు, సకలాభక్తుల గోవిందరావు, గొలివి రామారావు, బలగ ప్రహర్షకుమార్, రిటైర్డ్ తహశీల్దార్, యు.లింగరాజు, వృద్ధాశ్రమ నిర్వాహకులు, గుడ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సజావుగా జడ్పీ సమావేశం బడ్జెట్కు ఆమోదం

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లా పరిషత్ కు గత ఏడాది వచ్చిన ఆదాయం, ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు, వివిధ అనుబంధ శాఖలకు ప్రభుత్వం అందజేసిన నిధులు, చేపట్టిన వ్యయం పరిగణనలోకి తీసుకుని 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రవేశపెట్టిన బడ్జెట్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. జడ్పీ చైర్ పర్సన్ పిరియా విజయ అధ్యక్షతన బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 2024-2025 సంవత్సర సవరణ బడ్జెట్, 2025-26 సంవత్సర బడ్జెట్ ప్రవేశపెట్టగా..

జిల్లా ప్రజా పరిషత్ సహా పి.ఐ.యు, పంచాయితీరాజ్, పి.అర్.ఐ శ్రీకాకుళం, టెక్కలి, పాలకొండ డివిజన్లు, గ్రామీణ నీటి సరఫరా విభాగానికి సంబంధించిన బడ్జెట్ లు మొత్తం క్రోడికరించి అన్ని పద్దుల క్రింద 2025-26 సంవత్సరానికి గాను అంచనా బడ్జెట్ నందు రూ. 1580,59,07,806 లను రాబడిగా అంచనా వేస్తూ అందులో రూ. 1462,20,29,241 లు ఖర్చును అంచనా చూపిస్తూ సంవత్సరాంతానికి మిగులు రూ. 118,38,78,565 లను బడ్జెట్ గా పొందుపరిచారు.

జిల్లా ప్రజా పరిషత్ , శ్రీకాకుళం తో సహా పి.ఐ.యు డివిజన్, పంచాయితీరాజ్, శ్రీకాకుళం, పి.అర్.ఐ., పంచాయితీరాజ్, శ్రీకాకుళం, పి.అర్.ఐ., పంచాయితీరాజ్, టెక్కలి, పి.అర్.ఐ., పంచాయితీరాజ్, పాలకొండ మరియు గ్రామీణ నీటి సఫరా మరియు పారిశుద్ధ్యశ్ర, శ్రీకాకుళం వారియొక్క బడ్జెట్ లు క్రోడికరించి మొత్తం అన్ని పద్దుల క్రింద 2024-25 సంవత్సరం సవరణ బడ్జెట్ మొత్తం రూ.1411,54,99,739 రాబడిలో రూ.1306,32,44,486 లు ఖర్చును వహిస్తూ సంవత్సరాంతానికి మిగులు రూ.105,22,55,253లను అంతిమ నిల్వగా చూపించారు. సభ్యులంతా ఈ అంశాల వారీగా చర్చ నిర్వహించి బడ్జెట్ కు ఆమోదం తెలిపారు. జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాదికారి ఎల్ఎన్ వి.శ్రీధర్ రాజా, ఉప ముఖ్యకార్య నిర్వహణాదికారి డి.సత్యనారాయణ, పి.ఐ.యు డివిజన్, పి.అర్.ఐ., పంచాయితీరాజ్, శ్రీకాకుళం కార్యనిర్వాహక ఇంజినీరు ఎస్.రామకృష్ణ, పి.అర్.ఐ., పంచాయితీరాజ్, టెక్కలి, పాలకొండ కార్యనిర్వాహక ఇంజినీర్లు, పర్యవేక్షక ఇంజినీరు, గ్రామీణ నీటి సఫరా, పారిశుద్ధ్యం ఇంజనీర్లు, జడ్పీ ఉపాధ్యక్షులు పాలిన శ్రావణి, పలువురు జడ్పిటిసిలు, ఎంపీపీలు ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE V ADDL. JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM

O.S. 908/2022

Between:

M/s. Lakshmi Finance Private Limited, Rep. by its Special Power of Attorney Holder Kondra Anand ...Plaintiff

And

Sri Suggu Mohana Rao & another ...Defendants

SUMMONS

To,

Defendant No.2:

Sri Dunna Kumara Swamy,
S/o. Appa Rao, aged 44 years,
R/at D.No.1-86, Kotta Veedhi,
Amapadu, Vajrapukotturu,
Srikakulam-532218.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **31-01-2025** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **31-01-2025** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, ex-parte as per law.

(By Order of the Hon'ble Court)

TULALA VENKATESWARA RAO & KURUMUJI KOTESWARA RAO

Advocates

Visakhapatnam. **Cell: 9985747149**

వాహనాలు నడపడంలో జాగ్రత్తలు అవసరం

విశాలాంధ్ర - సోంపేట : డ్రైవర్లు వాహనాలు నడపడంలో జాగ్రత్తలు పాటించడం చాలా అవసరమని సోంపేట ఎస్సై లవరాజు పేర్కొన్నారు. విజయదుర్గా ఆలయ సమీపంలో బుధవారం ఆటో డ్రైవర్లుతో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. నిర్లక్ష్యం వలన ప్రమాదాలు అధికమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి ప్రమాదాల్లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోవడం, చాలా మంది క్షతగాత్రులు కావడం దురదృష్టకరమని అన్నారు. ఇటువంటి సంఘటనల వలన అనేక కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనాలను సరైన కండిషన్లో ఉంచడం, నిబంధనలు తప్పకుండా పాటించడం, సరైన వేగంలో వెళ్లడం ముఖ్యమని పేర్కొన్నారు. అధిక వేగం అనర్థాలకు హేతువు అని పేర్కొన్నారు.

పురపరిపాలనశాఖ

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం

టెండర్ నోటీసు

రేఖా.నెం.38/2023/E1/BOQ No's 1031-32(2nd Call), 1053-1062 (1st Call) తే:09-01-2025ది

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో సాధారణ నిదులతో చేపట్టు పనులకు ఇ-ప్రొక్యూర్మెంటు ద్వారా టెండర్లు పిలువబడుచున్నవి.

పనుల సంఖ్య : 12 అంచనా విలువ సుమారు రూ.117.95 లక్షలు

Bid Document Down load Start Date & Time	09.01.2025	11.00 AM
Bid Document Down load End Date & Time	23.01.2025	03.00 PM
Bid submission Closing Date & Time	23.01.2025	03.30 PM
Bid Document Open Date & Time	23.01.2025	04.30 AM

మిగతా వివరములకు ఆఫీసు పనివేళలలో తెలుసుకొనవచ్చును మరియు అంతర్జాలములో http://tender.apeprocurement.gov.in నందు చూడగలరు.

సం.//- నడిపేన రామారావు,
కమిషనరు, పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం

రైల్వే అభివృద్ధి పనులకు సహకరించాలి

జెడ్ఆర్‌యుసిసి మెంబర్ శ్రీనివాస రౌలో

విశాలాంధ్ర - కవిటి : రైల్వే అభివృద్ధి పనులకు పూర్తి సహకారం అందించాలని ఖుర్దా రోడ్డు డిఆర్ఎం హర్భజన్ సింగ్‌ను జెడ్ ఆర్ యు సి సి మెంబర్ శ్రీనివాస రౌలో కోరారు. ఈ మేరకు బుధవారం ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ లో ఖుర్దా రోడ్ డిఆర్ఎం హర్భజన్ సింగ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస రౌలో మాట్లాడుతూ ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ లో కొత్త గా నిర్మాణ పనులు చేపడుతున్న భవనాలు, టికెట్ కౌంటర్, రత్తకన్న రైల్వే గేట్ వద్ద బ్రిడ్జి పనులు గురించి సోంపేట రైల్వే స్టేషన్ లో షిఫ్ట్ రిజర్వేషన్ కౌంటర్ ఓపెనింగ్ చేయుట, జాడుపూడి రైల్వే స్టేషన్ లో బ్రహ్మపూర్, వైజాగ్ రైలు హాల్ట్ తదితర అంశాలపై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే సీనియర్ డీసీఎం, ఏఈఎన్ఐఓయు రైల్వే ఇంజినీర్లు పాల్గొన్నారు.

435 అక్రమ మద్యం బాటిల్ పట్టుకున్న జి.సిగడాం పోలీసులు

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కే.వి. మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు రాబోయే సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలు, కోడిపందాలు, మందు బెల్ట్ షాపులు, పేకాటలు నిర్వహణ, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు నేపథ్యంలో మంగళవారం జి. సిగాడం పోలీసు స్టేషను పోలీసులు మధ్యాహ్నం 13.30 గంటలకు నడిమి వలస గ్రామ జంక్షన్ వద్దకు వచ్చేసరికి ఎదురుగా టీవీఎస్ ఎక్స్‌సెల్ బండిమీద ఒక వ్యక్తి మూడు మూడు మూటలు వేసుకుని వస్తుండగా అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్, సిబ్బంది ఆపి అతని దగ్గర ఉన్న మూడు సంచులను తనిఖీ చేయగా అందులో కొన్ని మందు బాటిల్స్ ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు సదురు సంచులను క్షుణ్ణంగా తనిఖీ చేయగా సుమారు 56.926 వేల రూపాయల విలువ గల 435 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసి కేసు నమోదు చేసే జ్యుడిషల్ రిమాండ్‌కు తరలించినట్టు జె.ఆర్ పురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం అవతారం కేసు వివరాలు బుధవారం వెల్లడించారు.

పాడేరులో రోడ్డుప్రమాదంలో పొందూరు వాసి మృతి

విశాలాంధ్ర - పొందూరు : మండల కేంద్రం పొందూరు రామమూర్తి నాయుడు వీధికి చెందిన నల్లి వెంకటరమణ (49) అల్లూరి జిల్లా పాడేరులో జరిగిన రోడ్డుప్రమాదంలో బుధవారం మృతి చెందారు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు విజయనగరంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న నల్లి వెంకటరమణ పాడేరులో ఏపీఎస్పీ హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్నారు. బుదవారం విధులు ముగించుకుని విజయనగరం బైక్ కు వచ్చేందుకు సిద్ధపడిన వెంకటరమణ పాడేరు రోడ్డుపై కూరగాయలు కొనుగోలు చేసారు. వెనుకనుంచి ఎవరో పిలిచినట్లు అనిపించడంతో బండిపై వెనుకకు తిరిగారు. అప్పుడే అతివేగంగా వెనుకనుంచి వచ్చిన ద్విచక్రవాహనం బలంగా ఢీకొనడంతో బైక్ తో పాటు కొద్ది దూరం ఎగిరి పడ్డాడు. రోడ్డుపై తల బలంగా ఢీకొనడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతిచెందాడు. తోటి ఉద్యోగులు, స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించినా అప్పటికే మృతిచెం దినట్లు నిర్ధారించారు. అందరితో మంచిగా ఉండే వెంకటరమణ మృతిచెందడంతో పొం దూరు పట్టణంలోని నాయుడువీధిలో, స్నేహితులలో విషాదచాయలు అలముకున్నాయి. మృతుడికి భార్య పద్మ, కుమార్తె సాఫ్ట్వేర్ ఇంజనీరుగా పనిచేస్తున్నారు. ఇంజనీరింగ్ చదివిన కుమారుడు ఉన్నాడు వున్నారు. అంత్య క్రియలు నిమిత్తం మృతుడిని స్వగ్రామం పొందూరు తరలించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

రాజకీయాల్లో మకుటం లేని మహారాజు..శీరాములు నాయుడు

విశాలాంధ్ర - పొందూరు : మండలం కనిమెట్ట గ్రామంలో నిర్మించిన నూతన సచివాలయం ప్రాంభించినా గ్రామ సర్పంచ్ ప్రతినిధి ఆధీనంలో ఉండడంతో సచివాలయా న్ని ప్రవేటు ఆసుపత్రిలో నిర్వహించాల్సిన పరిస్థితి వచ్చింది. సచివాలయాన్ని నూతన భవనంలోకి మార్చకపోవడంపై ఎంఎల్ కూన రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యమూ సచివాలయం సర్పంచ్ ఆదీనంలో ఉండడానికి కారణమైంది. వాస్తవానికి సచివాలయాన్ని చెరవుగర్భం సర్వేనంబరులో నిర్మించ డంతో వివాదమైంది. వైసీపీ ప్రభుత్వంలో ప్రజాప్రతినిధుల ఒత్తిడితో అధికారులు చెరువుగర్భం సర్వేనంబరులో నిర్మించడానికి అధికారులు అనుమతులు ఇచ్చారు. 2020లో ప్రారంభిం చిన భవనాన్ని 2023లో స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రారంభించారు. భవనాన్ని ప్రారంభిం చి న తరువాత అధికారులు బిల్లుల చెల్లించలేదంటూ సర్పంచ్ ప్రతినిధి గంగాధరరావు సచివాలయం తాళాలు ఇవ్వకుండా తన ఆధీనంలో ఉంచుకున్నారు. ఈ భవనంలో సర్పం చ్ తన దాన్యం బస్తాలు వేసి గొడౌన్గా వినియోగిస్తున్నారని గ్రామానికి చెందిన కొంతమంది నాయకులు ఎంఎల్యే దృష్టికి తీసుకువెళ్లడంతో తక్షణమే సచివాలయం ప్రారంభిం చడానికి చర్యలు తీసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈవిషయంపై పంచాయతీరాజ్ డీఈ చంద్రశేఖర్‌ను వివరణ కోరగా చూస్తామని సరైన సమాధానం చెప్పకుండా తప్పుకున్నారు.

రబీలో ఆరుతడి పంటలతో మేలు

విశాలాంధ్ర - కవిటి : రబీలో ఆరుతడి పంటలు సాగు చేయడం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని ఏవో బి.దుర్గాప్రసాద్ అన్నారు. ఈ మేరకు బుధవారం మాణిక్యపురం సచి వాలయం పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ పంటలకు కావలసిన నువ్వు విత్తనాలు రైతు సేవా కేంద్రాలలో సిద్ధంగా ఉన్నాయని, ఈ ప్రాంతంలో నూవ్వు వంట సాగు చేస్తే రైతులకు లాభాలు చేకూరుతాయని తెలిపారు. అలాగే ప్రస్తుతం సాగవుతున్న పెసర, మినుము పంటలను పరిశీలించి రైతులకు వాటి సంరక్షణకు సూచనలు చేసారు. అలాగే కొబ్బరి రైతులకు ఉపయోగపడే కొబ్బరి మొక్కలను అందిస్తామని ఉద్యానశాఖ సహాయకులు లలిత కుమారి మాట్లాడుతూ కొబ్బరి పంటకు 4 నుంచి 15 సంవత్సరాలు మొక్కలకు ఒక్కొక్క మొక్కకు రూ.5.90 పైసలు 16 నుంచి 60 సంవత్సరాలకు రూ. 9.19 బీమా చెల్లించుకోవాలని, ప్రకృతి వైపరిత్యాలు వల్ల నష్టం సంభవిస్తే రూ.900 . నుంచి రూ.1750 వరకు బీమా లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు అన్వేష్,కార్యదర్శి మోహనరావు, ఇంజనీరింగ్ అసిస్టెంటు చాణిక్య, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు, సర్పంచ్ ప్రతినిధి దేవరాజ్ సాహు, ఎంపీటీసీ ప్రతినిధి సంతోష్, రైతులు పాల్గొన్నారు.

ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంపై డీసీహెచ్ఎస్ విచారణ



విశాలాంధ్ర - పొందూరు : మండలకేంద్రంలో ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి (సీహెచ్సీ)లో సిబ్బంది నిర్లక్ష్యంపై బుధవారం డీసీహెచ్ ఎస్ కళ్యాణబాబు విచారణ చేపట్టారు. ఆదివారం ఆసుపత్రికి చికిత్సకు వచ్చిన తనకు కనీసం లోపలకు రాకుండానే చికిత్స చేయకుండా, రక్తపరీలు చేయడానికి సిబ్బంది లేరంటూ పంపించి నిర్లక్ష్యం వహించారని తుంగపేట గ్రామానికి చెందిన పైడి వైకుంఠరావు కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఇచ్చిన పిర్యాదుపై ఫిర్యాదు దారుడు వైకుంఠరావు సమక్షంలో డీసీహెచ్ ఎస్ కళ్యాణ్ బాబు విచారణ జరిపారు. నాలుగు మండలాల రోగులకు కీలకమైన ఆసుపత్రిలో ఆదివారం లాబ్ టెక్నీషియన్ లేకపోవడంపై పిర్యాదు దారుడు డీసీహెచ్ఎస్ ముందు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆదివారం లాబ్ సిబ్బంది లేకపోయినా విధులలో సిబ్బంది అవసరమైన పరీక్షలు చేయాలని ఆదేశించారు. సిబ్బందిని పర్యవేక్షించాలని సూపరింటెండెంట్ సుజాతకు ఆదేశించారు.

మోడీ సభకు తరలి వెళ్లిన అభిమానులు

విశాలాంధ్ర - ఆమదాలవలస : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పలు అభివృద్ధి కార్య క్రమాల శంకుస్థాపనకు బుధవారం విశాఖపట్నం విచ్చేసి జరుపు తలపెట్టిన సభకు ఆముదాలవ లస నియోజకవర్గం నుంచి కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉత్సాహంగా తరలి వెళ్లారు. ఆముదాలవలస ప్రాంతానికి కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ నేతృ త్వం వహించారు. ప్రతి గ్రామం నుంచి వందకు పైగా అభిమానులు నాయకులు ఏర్పాటు చేసిన బస్సుల్లో తరలి వెళ్లారు. ముందుగా నిర్దేశించిన మేరకు భోగాపురం వద్ద భోజన ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనకు చేయనున్న నేపథ్యంలో సభకు తరలి వెళ్లే అభిమానులకు మండల అధికారులు పర్యవేక్షించారు. ఒక్కో బస్సు బయలుదేరిన సమయం వాహనాలు బయలుదేరిన సమయం అందులో ఉన్న సభ్యులు వివరాలను వీరికి సౌకర్యాలను కల్పించే కేంద్రం వద్దకి ఫోటోలు పంపించారు. దీని ద్వారా దూరం నుంచి వెళ్లే వారికి సౌకర్యాలు కల్పన సభా ప్రాంగణం వద్ద కల్పించనున్నారు. ఇన్చార్జిలుగా ఉన్న అధికారులు తిరిగి వారు ఇళ్లకు చేరేవరకు పర్యవేక్షణ చేస్తారు.

వేరుశనగలో అంతరపంటగా మొక్కజొన్న లాభదాయకం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : వేరుశనగలో అంతర పంటగా మొక్కజొన్న ఎంతో లాభదాయకమని సంతబొమ్మాళి మండలం వ్యవసాయశాఖ అధికారి రాళ్లపాటి అప్పారావు అన్నారు. బుధవారం సంతబొమ్మాళి పంచాయతీ వెంకటా పురం పంట పొలాల్లో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత సీజన్లో రైతులు వేరుశనగ పంటలో మొక్కజొన్నతో పాటు ఇతర అంతర పంటలు లాభదాయకంగా ఉంటాయని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, స్థానిక రైతులు ఉన్నారు.

ప్రధానమంత్రి సభలో సంతబొమ్మాళి కూటమి క్యాడర్

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నంలో జరిగిన సభకు విచ్చేసిన సందర్భంగా, సంతబొమ్మాళి మండలం నుంచి కూటమి నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. బుధవారం ఉదయానికే సంతబొమ్మాళి మండలంలో గల, పలుకూడలి ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు ఇతర వాహనాలు రావడంతో, మండలంలో గల అన్ని పంచాయతీల నుంచి తెలుగుదేశంపార్టీ, జనసేన బిజెపి నాయకులు బయలుదేరి వెళ్లి సభలో పాల్గొన్నారు.

ప్రధాని సభకు తరలిన కూటమి నేతలు, కార్యకర్తలు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : విశాఖ పట్నంలో భారత ప్రధాని నరేంద్రమోడీ పాల్గొనే కార్యక్రమానికి ఎచ్చెర్ల కూటమి నేతలు, కార్య కర్తలు, అభిమానులు తరలివెళ్లారు. ప్రత్యేకంగా వాహనాలు ఏర్పాటుచేసి గ్రామాల వారీగా కూటమి నేతలు ఈ సభకు వెళ్లారు. జిల్లా తెదేపా మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైడి వేణుగోపాలం, మండల టీడీపీ అధ్యక్షుడు బెండు మల్లేశ్వరరావు, కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ అన్నెపు భువనేశ్వరరావు, బీజేపీ నియోజకవర్గ కో కన్వీనర్ సంపతిరావు నాగేశ్వరరావు తదితరులు తరలివెళ్లారు.

క్రీడల్లోనూ యువత ముందుండాలి

- మాజీ మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ
- ఆదివాసీల క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

విశాలాంధ్ర - మెళియాపుట్టి : విద్యుత్ పాటు క్రీడల్లో సైతం గిరిజన యువత రాణించాలని మాజీ మండల అధ్యక్షులు బైరిసింగి లక్ష్మీనారాయణ అన్నారు. మెళియాపుట్టి మండలం వెంకటాపురం గ్రామంలో బుధవారం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ క్రికెట్ టోర్న మెంట్లో మెళియాపుట్టి, టెక్కలి నందిగాం మండలాల చెందిన 30 టీములు టోర్నమెంట్లో పాల్గొంటున్నట్టుగా ఆయన తెలియజేశారు. ఈనెల 12వ తేదీన ఫైనల్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయనతోపాటు వివిధ గ్రామాలకు చెందిన క్రీడాకారులు, గిరిజన యువత తదితరులున్నారు.

మకుటం లేని మహారాజు గొర్లె శ్రీరాములు నాయుడు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : మాజీమంత్రి, రాజకీయాల్లో మకుటం లేని మహారాజుగా మెలిగిన స్వర్గీయ గొర్లె శ్రీరాములు నాయుడు 20వ వర్ధంతి నివాళి వేడుకలు శ్రీకాకుళం నగరంలో జిల్లాతూర్పు కాపుసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మూడున్నరదశాబ్దాల రాజకీయ జీవితంలో నీతి, నిజాయితీ, నిబద్ధత తో పనిచేసి. అందరి అభిమానాన్ని పొందిన ఏకైక నాయకునిగా శ్రీరాములు నాయుడు పేరుగాంచారని శ్రీకాకుళం జిల్లా తూర్పుకాపు సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎస్. మోహనరావు, శాసపు జోగినాయుడు, డాక్టర్ ఎం. రామజోగినాయుడు, కిల్లారి నారాయణరావు, వాళ్ళ శ్రీరాములు నాయుడులు అన్నారు. శ్రీకాకుళం జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పాటుపడే మొదటి తరం నేతల్లో శ్రీరాములు నాయుడు అగ్రగణ్యులు అని కొనియాడారు. మాజీమంత్రిగా జెడ్పీ చైర్మన్ గా పదవులు నిర్వహించి ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించారని ..విద్యాభివృద్ధికి.. సాగునీటి రంగం అభివృద్ధికి బాటలు వేశారని అన్నారు. జాతిఆణి ముత్యంగా కీర్తించబడే శ్రీరాములు నాయుడు కాశ్య విగ్రహాన్ని త్వరలో కుటుంబ సభ్యుల సౌజన్యంతో శ్రీకాకుళం నగరంలో ప్రధాన కూడలిలో.. ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తూర్పుకాపులకు బీసీడిలో చేర్చి జాతిని అన్ని రకాల ఉద్ధరించి, రాష్ట్రంలో తగిన గుర్తింపు గౌరవం తెచ్చిన మహోన్నత వ్యక్తిత్వం కలిగిన నేత స్వర్గీయ గొర్లే శ్రీరాములు నాయుడు అని ప్రశంసించారు. అనంతరం ఏడు రోడ్ల కూడలి వద్ద మరియు కిమ్స్ హాస్పిటల్ రోడ్ లో గల శ్రీరాములునాయుడు విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ నివాళులు కార్యక్రమంలో శ్రీకాకుళం మాజీ మున్సిపల్ చైర్మన్ స్వర్గీయ అందవరపు వరం కుమారుడు టీడీపీ యువనేత ప్రసాద్.. శ్రీరాములు నాయుడు కుటుంబ సభ్యులు కనుగుల దుర్గా శ్రీనివాస్ ..కురిటి రామకోటేశ్వర రావు.. సామాజిక సేవకులు బి వి రవిశంకర్.. తూర్పుకాపు సామాజిక వర్గం ప్రతినిధులు.. లంక గాంధీ.. కెళ్ల చిన్న కృష్ణ, డోల బాలకృష్ణ, అంపోలు లక్ష్మణరావు, మిర్తివాడ ప్రభాకర్, అంకదాల తవిటన్న, కొమ్ము రమణ మూర్తి, వాన కృష్ణచంద్, వావీలపల్లి జగన్నాథ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కరాపాడు టోల్‌గేట్ ఏర్పాటులో నిబంధనలు సక్రమమేనా?

విశాలాంధ్ర - సోంపేట : జాతీయ రహదారిపై కవిటి మండలం పరిధిలో కరాపాడు వద్ద ఏర్పాటు చేసిన టోల్‌గేట్ నిబంధనల ప్రకారం సక్రమమేనా అంటూ బీసీ కులాల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బీన ఢిల్లీరావు, సంఘ ప్రతినిధి పల్లి హరిశ్చంద్ర సంబంధిత అధికారులను ప్రశ్నించారు. జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్‌ను బరంపురంలో కలిసి సమాచార హక్కు చట్టం ద్వారా ధరఖాస్తు అందజేశారు. నిబంధనల ప్రకారం రెండు టోల్‌గేట్ల మధ్య దూరం కనీసం 60 కిలోమీటర్లు ఉండాల్సి ఉండగా పలాస మండలం లక్ష్మీపురం టోల్‌గేట్ నుంచి కరాపాడు టోల్‌గేట్ వరకు కేవలం 43 కిలోమీటర్లు మాత్రమే ఉందని ఇది నిబంధనలకు విరుద్ధమా కాదా అంటూ ప్రశ్నించారు. ఈ ధరఖాస్తుపై ప్రాజెక్ట్ డైరెక్టర్ మూడు రోజుల్లో సమాధానం ఇస్తామని హామీ ఇచ్చినట్లు ఢిల్లీరావు తెలిపారు. ఇదే టోల్‌గేట్ గతంలో ఇచ్ఛాపురం శివారున ఏర్పాటు చేయగా కొన్నాళ్ల తర్వాత కరాపాడు వద్దకు మార్చడంలో ఆంతర్యం ఏమిటని ప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. దీనిపై ప్రజాప్రతినిధులు కనీసం స్పందించకుండా మౌనం దాల్చడం వలన ఈ ప్రాంతంలో పేదవర్గాలు టోల్ గేట్ రుసుంల భారాన్ని భరించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

జలుమూరులో లోపించిన పారిశుధ్యం... పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - జలుమూరు : మండల కేంద్రం జలుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే రహదారి ప్రక్కన వ్యవసాయ శాఖ కార్యాలయం ఆవరణలో పారిశుద్ధ్యం లోపించింది. దీనివలన వైద్య కార్యాలయానికి వెళ్లే మరియు కళాశాలకు వెళ్లే ప్రజలు, విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రం ప్రధాన కార్యాలయాలకు వెళ్లే రహదారి పక్కనే ఇలా అపరిశుభ్రత ఉంటే పల్లెలు ఎలా ఉంటాయో అని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పరిశీలించి దీనిపై చర్యలు చేపట్టాలని సూచించారు. దీని వలన అనేక అనర్థాలు చోటు చేసుకుంటున్నయని శాశ్వత పరిష్కారం చేపట్టాలని ఇక్కడికి వచ్చి వెళ్లే ప్రజలు అంటున్నారు.

నిబంధనలకు వ్యతిరేకంగా ఇసుక ఎగుమతులు

విశాలాంధ్ర - జలుమూరు : ఉచిత ఇసుక సరఫరాతో నిబంధనలకు వ్యతిరేకంగా అధికారులు లెక్కచేయకుండా ఎటువంటి అనుమతులు పాటించ కుండా ఇష్ట రాజ్యంగా ఇసుక ఎగుమతులు అవుతు న్నాయి. వగలే కాదు రాత్రి వేళలో కూడా ఇసుక రవాణా జరుగు తుంది కనీసం ఇసుకపై పరదాలు కట్ట కుండా వచ్చిన విధంగా లోకల్ ట్రాక్టర్లు ఇసుక రవాణా చేయడంతో అనేక ఇబ్బందులు కలుగుతుందని పలువురు ప్రయాణికులు ఆందోళన చెపుతున్నారందుతున్నారు ట్రాక్టర్ వెనుక వచ్చిన వాహనాలు నానా అవస్థలకు గురవుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. నచ్చిన విధంగా ఏటిలో నుండి ఇసుకను తీసుకువెళ్తున్నారనే విమర్శ వినిపిస్తున్నాయి. ఎటువంటి ఆంక్షలు పాటించకుండా వెళ్తున్న సంబంధిత అధికారులు పరిశీలించకపోవడంపై అనేక విమర్శలు వినిపిస్తున్నాయి ఇప్పటికైనా అధికారులు పరిశీలించి ఇసుక రవాణాపై నిఘా వేయాలని ప్రజలు కోరుతున్నారు.

వేతనం రూ.300 వచ్చే విధంగా పనులు చేయించాలి

విశాలాంధ్ర - కవిటి : ఉపాధి కూలీలకు రోజువారి వేతనం రూ.300 వచ్చే విధంగా పనులు చేయించాలని పలాస క్లస్టర్ ఏపీడీ సిహెచ్. శ్రీనివాస రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం కవిటిలోని ఉపాధి కార్యాలయం కవిటి, ఇచ్ఛాపురం మండలాలకు చెందిన సాంతిక సహాయకులు, క్షేత్ర సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతనదారులకు రోజుకు రూ.300 వేతనం వచ్చే విధంగా కొలతలు ద్వారా పనుల చేయించి పని చేసిన తర్వాత దాన్ని కొలత చేసి వేతనం మస్తర్లలో వేయాలని ఆదేశించారు. రైతుల తోటల్లో కందకాలు, నీటి కుంటలు మరియు రింగ్ ట్రించులు, అమృత సర్వర్ చెరువులు, తోటల రహదారుల్లో రోడ్డుకి ఇరువైపుల మొక్కలు నటడం వంటి వాటిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, కవిటి, ఇచ్ఛాపురం ఏపీవోలు మోహనరావు, శ్రీనివాస్ రిసోర్స్ పర్సన్స్, కంచిలి ఏపీవో, సోంపేట ఈసీ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఎంజీఆర్ ఆధ్వర్యంలో మోదీ సభకు భారీగా తరలిన ప్రజలు

విశాలాంధ్ర - హిర మండలం/పాతపట్నం : బుధవారం ఉదయం 8 గంటలకు పాత పట్నం నియోజకవర్గంలోని 5 మండలాలు నుంచి నలుమూలల నుంచి 10 బస్సులు, 135 కారులతో భారీగా కూటమి నాయకులు, ప్రజలు విశాఖపట్నం లోబుధవారం సాయింత్రం 4 గంటలకు జరుగుప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సభ కు హాజరయ్యారు. పలు అబి వృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు విశాఖ పట్నం విచ్చేయుచున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమావేశానికి పాతపట్నం నియోజక వర్గం శాసన సభ్యులు మామిడి గోవిందరావు ఆధ్వ ర్యంలో నియోజకవర్గంలోని ఐదు మండలాలు నుంచి తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి వెళ్లారు. ఈ సమావేశానికి 10 బస్సులు, 165 కారులతో సుమారు 2500 మంది తరలి వెళ్లారు.

ప్రధానమంత్రి మోడీ సభకు పాతపట్నం శాసనసభ్యులు మామిడి అభిమానులతో హాజరు

విశాలాంధ్ర - జలుమూరు/పాతపట్నం : బుధవారం విశాఖపట్నంలో జరిగిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్యక్రమాలకు పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు తన అభిమానులతో స్వయంగా వాహనాలపై తరలి వెళ్లడం అందరికీ ఆశ్చర్యపరిచింది. నేరుగా వాహనాలతో పాతపట్నంలో బయలుదేరి విశాఖకు చేరుకున్నారు. పాతపట్నంలో వాహనాలను జండా ఊపి ప్రారంభించారు. మొదటి వాహనంలో స్వయంగా ఆయనే నిల్చొని అభిమానులకు ఉత్సాహం కల్పిస్తూ ప్రయాణాన్ని కొనసాగించారు.

రేపటి నుంచి జగనన్న సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - ఆమదాలవలస : యువతలో క్రీడా నైపుణ్యం, క్రీడా స్ఫూర్తి నింపేలా జిల్లాస్థాయిలో జగనన్న సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 10, 11 తేదీలలో రెండు రోజుల పాటు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీలో గెలు పొందిన జట్లకు మొదటి బహుమతి 50 వేలు, రెండవ బహుమతి 30 వేలు, మూడవ బహుమతి 20 వేలు, నాలుగో బహుమతి 20 వేలు అందించ నున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఆస క్తి గల క్రీడాకారులు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు భాను ప్రకాష్ 9963539264, రాఘవేంద్ర రావు 9640992916 నంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ పోటీలను ఆమదాలవలస పట్టణం దరి రావికండిపేట గ్రామ మైదానంలో నిర్వహించబడతాయన్నారు.

క్రమశిక్షణతోనే ఉన్నత లక్ష్యాలు

విశాలాంధ్ర - కవిటి : విద్యార్థి దశలో క్రమశిక్షతోనే ఉన్నత లక్ష్యాలు చేరు కుంటారని బాలక లోకనాథం. బుర్రకథ దళం విద్యా ర్థులకు ఉద్బోదించారు. ఈ మేరకు బుధవారం మాణిక్యపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థి మేలుకో అనే బుర్రకథను విద్యార్థులకు వినిపించి విద్యా ర్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఇప్పటి నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకొని వాటి సాధనకు కృషి చేయాలని ఉద్బోదించారు. ఈ సందర్భంగా పాఠశాల వద్ద బుర్రకథ దళం సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.